..గురితప్పిన దారి..

కె. అమ్మిరాజు

నున్నటి సిమెంటురోడ్డుమీద చెవ్రొలెట్ కారు నిశ్శబ్దంగా జెట్టిలా జారుతూ పోతోంది. శీతకాలపు చలిగాలి కిటికీ తలుపులలోంచి తెరలు తెరలుగాలోనికి త్రోసుకువస్తోంది. దట్టంగా పట్టివున్నమంచు అప్పుడప్పుడే విడిపోతోంది. రోడ్డుప్రక్క చిక్కని పచ్చిక మైదానంపై తెల్లని తుషారబిందువులు సూర్యకిరణాల్లో మెరుస్తున్నాయి.

రాజు దీర్ఘాలోచనపరుడై వెనుక సీట్లో వెనుకకు చేరబడి కూర్చుని వున్నాడు. ఖరీదైన

★ మొదటి బహుమతి డిటెక్టివ్ కథ ★

ఊలెన్ సూటు ధరించాడు. చెవులమీదుగా మఫ్లర్ బిగించి కట్టుకున్నాడు. నోట్లో సిగరెట్టు వెలుగుతోంది. అతనికి బాహ్యచింతనే లేనట్టుంది. నోట్లో సిగరెట్ నోట్లోనే మెల్లిగా కాలి, హరించుకుపోతోంది. పెదిమలు ఒక్కసారిగా చుట్టుమన్నాయి. సిగరెట్టు అప్రయత్నంగానే క్రిందపడిపోయింది. ఒక్క ఉదుటున లేచి కూర్చుని క్రిందపడ్డ సిగరెట్, కార్పెట్‌కివేసి బూటుకాలితో పరపరా రాసి క్రొత్త సిగరెట్టంటించాడు.

నారాయణగారు తెల్లవారేసరికిచనిపోయి వున్నాడు. ప్రాతఃకాలాన్నే స్నానాదికాలు నిర్వర్తించుకుని అల్పాహారం చేయడం ఆయన అలవాటు. ఎప్పుడూ లేనిది ఆయన ఆరోజు లేవలేదు. ఏక్షణంలో జరుగవలసిన దాక్షణంలో జరుగకపోతే ఆయనకి చాలాకోపం వస్తుంది. ఏమాత్రమాలస్యమయినా, ఆలస్యానికి కారణభూతులైనవారిని క్షమించలేడు. 'ఇది ఏమిటా ఈరోజు' అనుకుంటూనే సుబ్బన్న పైముకు "కాఫీ ట్రే" పుచ్చుకుని తెర త్రోసుకుని ప్రవేశించాడు. నారాయణగారింకా నిద్రలేవలేదు. లేపుదామా! వద్దా! అని రెండు నిముషాలు తటపటాయించి, క్రిందకు వెళ్ళి చిన్నమ్మగారిని తీసుకు వచ్చాడు. ఇందిర తండ్రిచేయి పుచ్చుకుని లేపబోయింది. ఆయనశరీరం కట్టెలా బిగుసుకుపోయి వుంది. ఆయన అంతరాత్మ అంతరిక్షాని కెప్పుడో ఎగిరిపోయింది.

ఆనంద్ పోలీసులకు ఫోను చేశాడు. ఇన్స్పెక్టరు రమణ సంగతి స్థూలంగా వివరించి సరాసరి నారాయణగారింటికి రమ్మనమని రాజుకి ఫోనుచేశాడు.

కారు మెల్లిగా ఆగింది. డ్రైవరు వచ్చి తలుపు తెరచి పట్టుకున్నాడు. రాజు కారు దిగగానే, మఫ్టీలో వున్న పోలీసు శాల్యూట్ చేశాడు. రాజు అతన్ని చిరునవ్వుతో పలుకరించి భవనంలోకి దారితీశాడు.

నారాయణగారు పెద్ద మిల్లుఓనరు. రోజూ వేలమీద వ్యాపారం చేస్తారు. లక్షలకి లక్షలు ఆయన ఇనుపపెట్టెలో మూల్గుతున్నాయి. మనిషి చాల నిక్కచ్చి. ఆయనంటే ఇంట్లో అందరికీ హడల్! ఆయన కుమారుడు ఆనంద్. పేరుకు తగ్గట్టు ఉత్తవిలాసరావు. ఎప్పుడూ కారులో వూరిమీద తిరుగుతూనే వుంటాడు. సినీమాలకీ, డ్రామాలకీ డబ్బు రెండుచేతులా గుప్పేస్తాడు. మిత్రుడు ప్రభాకరంతో కలిసి చాటుమాటున త్రాగుతాడని, గుర్రప్పందేలకు డబ్బు పుష్కలంగా వెచ్చిస్తాడని వినికిడి. ఆనంద్ అంటే నారాయణగారి కేమంత ఇష్టంలేదు. ఆస్తి అతనికి రాస్తే, తొందరగా హరించుకుపోతుందని ఆయనకి భయం. ప్రభాకరంస్నేహం మాని దుర్వ్యసనాలు విసర్జించకపోతే, ఆస్తిలో గుడ్డిగవ్వైనా దక్కనివ్వనని బాహాటంగానే చెప్తూండేవారు. కాని ఆనంద్ ఇది ఏమీ అంత పట్టించుకునే వాడు కాడు. ఒక్క నవ్వు నవ్వేవాడు.

కమలమ్మగారిదీ మొదట్లో కలిగిన కుటుంబమే. రానురాను కలిమి కానరాకుండ పోయింది. తమ్ముడు కమలాకరాన్ని తీసుకు వచ్చి మిల్లులో మేనేజరుగా వేయించింది. అతనికి కూతుర్నివ్వాలని కమలమ్మగారి అభిలాష. కానీ నారాయణరావుగారికి మాత్రం ఈ వియ్యమేమాత్రం ఇష్టంలేదు. ఇందిరకు మాత్రం కమలాకరమంటే తగని మక్కువ. విశాలమైననుదురు, కొనదేలిన నాసిక, మేలిమి బంగారానికి మెరుగులుదిద్దే దేహచ్ఛాయ, క్రొద్దిగా క్రిందకి వాలి దేన్నికూడా అంటీ అంటనట్టు చూసే పెద్ద కన్నులు, వదనంలో స్ఫుటాస్ఫుటంగా వుండే సన్నని విచారరేఖ, ఐదడుగుల పది అంగుళాల పొడవు, పొడుగుకు తగ్గ లావు కల్గి, జగత్తంతా మిథ్యని తీవ్రచింతన చేసే వేదాంతిలా వున్న మేనమామను చూస్తుంటే, ఆమెకు గిలిగింతలు పెట్టినట్టుండేది. ఎంతసేపు చూసినా చూడాలనిపించేది.

సావడిలో ప్రవేశించేసరికి, రమణ ఇందిరనేమో ప్రశ్నిస్తున్నాడు. ఆమె ప్రక్కనే కమలమ్మగారు, ఎదురుగా మరొక సోఫాలో ఆనంద్ కూర్చుని వున్నారు. వాళ్ళందరి ముఖాల్లోను విచారంకంటె భయమే ఎక్కువగా కన్పిస్తోంది.

రమణ లేచి రాజుతో కరస్పర్శచేసి, తీసుకువెళ్ళి తనప్రక్కన కూర్చోబెట్టుకుని అందరినీ పరిచయంచేసి, తనకు తెలిసినంత వరకూ వివరంగా తెల్పాడు.

హతుడు నిద్రపోతున్నట్టు మంచంమీద వెల్లకిల పడుకుని వున్నాడు. గది చాల విశాలమైనది. పెద్దపెద్ద బీరువాల్లో పుస్తకాలు అందంగా అమర్చి వున్నాయి. కిటికీలకు రంగురంగుల అద్దాలు, చక్కని సిల్కు తెరలు వున్నాయి. నేలంతా నున్నని పాలరాతి గచ్చు. ఆగచ్చు, ముఖం చూసుకుని తల దువ్వుకోవచ్చునంత నున్నగా వుంది. ఏమూలా చిన్న కాయితపు ముక్కైనా లేకుండా గదిఅంతా అద్దంలా శుభ్రంగా వూడ్చివుంది. కంకీలనుండి నాలైదు ఖరీదైన సూట్లు మడతన్నా చెదరకుండా వ్రేలాడుతున్నాయి. ప్రక్కనేవున్న బట్టలస్టాండు మీద ఖద్దరుసిల్కు లాల్చీ, ధోతీవున్నాయి. నారాయణగారికి పారిశుద్ధ్యవిషయంలో వుండే పట్టుదల ఎంతవారికైనా ఆశ్చర్యమానసులను జేస్తుంది.

గదిమధ్యలో చిన్న గుండ్రని బల్లవుంది. దానిమీద నాలైదు పుస్తకాలు ఒకదానిపైనొకటిగ దొంతరగా పెట్టి వున్నాయి. దొంతరప్రక్కన లెటరు హెడ్సు, కలం, రూళ్ళకర్ర, కాగితాల నదిమిపట్టే గాజుదిమ్మ వున్నాయి. పడుకుని చదువుకునేందుకు వీలుగా, వరండాలోకి వెళ్ళే ద్వారంవైపు త్రిప్పిన పడకకుర్చీ, టేబిలుపై ఆనుకుని రాసుకోవడానికి వీలుగా ఒక పేముకుర్చీ వున్నాయి. వస్తువులన్నీ అతినిరాడంబరతను సూచించేవైనా రమణీయంగా అలంకరింపబడి గదికి విశిష్ట సౌందర్యాన్ని చేకూరుస్తున్నాయి.

ఆ గదిలోనుంచి ప్రక్కనే ఆనుకునివున్న ఆఫీస్‌గదిలోకి త్రోవవుంది. ఈ రెండు గదులనూ వేరుచేస్తూ ద్వారాలైతే లేవు, కానీ వీథిగుమ్మానికున్నట్టే చక్కని డిజైన్లు కుట్టిన సిల్కు తెరలు, రెండు భాగాలుగా వుండి ఇరువైపులకొత్తిగింప వీలైనవి వున్నాయి.

హతుని పడకప్రక్కనే చిన్నస్టూలు- స్టూలుమీద సగంవరకూ నీటితో నింపిన గాజుకూజా, మూత, గాజుగ్లాసు, రెండు స్లీపింగ్ పిల్సు వున్నాయి. ఒకమూల ఇనపపెట్టె వుంది. అన్నింటినీ ఆమూలాగ్రంగా పరిశీలించి హాలులోకి తిరిగివచ్చారు. ఒక్కొక్కళ్ళనే పిలచి ప్రశ్నించడం మొదలెట్టారు.

* * *

"అయితే నారాయణరావుగార్ని నువ్వే ఆఖరిసారి చూశావన్నమాట?"

"చిత్తమండి." ముందుకు కొద్దిగా వంగి నుంచుని వినయంగా చేతులు కట్టుకుని సుబ్బన్న జవాబిచ్చాడు.

★ గురి తప్పిన ఉరి ★

"ఎన్ని గంటలకి?"

"ఎనిమిది గంటలకండి."

"సరిగ్గా ఎనిమిది గంటలకా?"

"అవునండి."

"అంత కచ్చితంగా ఎల్లా తెలుసు?"

"బాబుగారు చాల కచ్చితమయిన మనిషండి. సరిగ్గా ఎనిమిది కొడుతోందనగా మంచినీళ్లు గదిలో పెట్టాలండి. తరువాత ఎంతో అవసరమైతేతప్ప, మళ్ళీ ఎవరూ ఆయనగదిలో కెళ్ళగూడదండి."

"అయ్యగారు రెన్నింటికి పడుకుంటారు?"

"తొమ్మిది గంటలకండి."

"పడుకోబోయేముందు మంచి నీళ్ళేమైనా త్రాగుతారా?"

"త్రాగుతారండి."

"నువ్వు చూసినప్పు డెల్లావున్నారు?"

"మామూలుగానే వున్నారండి. పుస్తకమేదో చదువుకుంటున్నారు."

"ఏ కుర్చీలో కూర్చున్నారు?"

"పడకకుర్చీలోనండి."

"నీతో ఏమైనా మాట్లాడారా?"

"లేదండి. తలకాయెత్తిచూసి, మళ్ళీ చదువుకోడం మొదలెట్టారండి."

"మళ్ళీ తెల్లవారి మొదటకూడా నువ్వే చూశావన్నమాట."

"అవునండి. బాబుగారు చాల పొద్దుండగానే లేస్తారండి. స్నానం, జపం చేసుకుని కాఫీ తాగుతారండి. ఈ వేళ ఎంతకీ లేవకపోతే, ఏమిటా ఇది అనుకుంటూ కాఫీ పుచ్చుకు లోపలికెళ్ళానండి, బాబుగారు పిలిచినా పలక్కపోతే, క్రిందకు వెళ్ళి చిన్నమ్మగార్ని పిలుచుకు వచ్చానండి."

"నువ్విక్కడెన్నాళ్ళనుంచి పని చేస్తున్నావ్?"

"సుమారు ముప్ఫయేళ్ళ నుంచండి."

"నీకు తెలసినంతవరకు అయ్యకి విరోధు లెవరైనా వున్నారా?"

"అది నా కెల్లా తెలుస్తుందండి?"

"ఆయ నెటువంటాయన?"

"కోపమైతే ముక్కుమీ దుంటుందిగాని, మనసు వెన్నపూస కదండి! అంత మంచి మనిషిని నాజన్మంలో చూడలేదండి."

సుబ్బన్న పైగుడ్డలో కన్నీ ళ్ళొత్తుకున్నాడు.

"సరే. నువ్వెళ్ళి మీ చిన్నమ్మగారిని పంపు."

"చిత్తమండయ్యా" సుబ్బన్న నమస్కరించి వెళ్ళిపోయాడు.

* * *

"మీరు మీ నాన్నగారి నెన్నింటికి చూశారు?"

"5-45 అవుతుందండి."

"చాల ప్రొద్దుండగానే అన్నమాట."

"అవునండి. మాఇంట్లో అందరం పెందలకడనే లేస్తాం, లేకపోతే మా నాన్నగారికి కోపంవస్తుంది."

"తరవాత?"

"సుబ్బన్న వచ్చి 'బాబుగారేమిటో కేకేసినా లేవటంలేదు రం'డనిచెప్పి తీసుకు వెళ్ళాడండి, నే వెళ్ళి నాన్నగారి చేయి పుచ్చుకుని, లేపబోయాను. చేతికి చల్లగా తగిలేసరికి భయమేసి, అమ్మను కేకేశానండి"

ఆమె భయంతో కొంచెం వణికింది. కనుపాపలు చలించాయి.

"గదిలో దేన్నైనా ముట్టుకొన్నారా?"

"లేదండి."

"ఇంకేమయినా మీరు చెప్పదలచుకున్న దుందా?"

"లేదండి."

"సరే మీ అమ్మగార్ని పంపండి."

* * *

"మీ కెవరిమీదనైనా అనుమాన ముందా కమలమ్మగారు?"

"ఇదంతా నా ప్రారబ్ధం కాకపోతే, ఇంకా అనుమాన మేమిటండి," అంది ఆవిడ అరచేతితో నుదుటిమీద కొట్టుకుంటూ.

రమణ రెండు క్షణాలాగి మళ్ళీ ప్రశ్నించాడు.

"మీ సుబ్బన్నెటువంటివాడండి."

చాల నమ్మకస్తుడండి. మాయింట్లో నేను కాపరానికి రాకపూర్వంనుండి వుంటున్నాడండి. ఆయనంటే సుబ్బన్నకి ప్రాణమండి. సుబ్బన్న చేత్తో ఇచ్చినది, విషమైనా సరే, ఆయన సందేహించకుండా త్రాగేస్తారండి."

"అయితే, ఆసరా చూసుకుని సుబ్బన్న విషమియ్యడాని కేం అవకాశం లేదుకదా?"

"రామ! రామ! ఆమాట కలలోకూడ తలపెట్ట కూడదండి."

"మీ వంటవాడు?"

"వాడిదేముందండి? ప్రొద్దున్న వస్తాడు; వంటచేసి వెళ్ళి సాయంత్రం మళ్ళీ వంట చేసి పోతాడు."

ఆ దగ్గును అణచండి-ఆ గొంతుపుండుకు ఉపశమనం కలిగించి మాన్పండి రొమ్ము, శ్వాసకోశ బాధలను వెంటనే తొలగించండి

పెప్స్ సేవించండి.

PEPS

జగద్విఖ్యాతి గాంచిన

గొంతు, రొమ్ము టేబ్లెట్లు

మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన, నివారక సారములు కలవి. మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరిఅయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంత శక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణిచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్‌ప్లుయేంజా. బ్రోంకైటిస్ చికిత్సకు అవి అమోఘమైనవి.

సోల్ ఏజెంట్లు : దాదా & కో; 86, నైనప్పనాయక్ వీధి, మద్రాసు-3.

"మీరు సాయంత్రం ఎన్నింటికి భోం చేస్తారు?"

"ఏడు గంటలకల్లా చేస్తామండి."

"అంటే ఏడు గంటలదాకా వంటమనిషి వుంటాడన్న మాట."

"అవునండి."

"సుబ్బన్నకి తెలియకుండా వంటవాడు, నీళ్లలో విషం కలుపకూడదూ?"

ఆమె ఒక్కక్షణ మాలోచించింది. "అవకాశ ముందిగాని, వంటవాడు ఆయనకు విష మీయవలసిన అవసర మేముందండి?"

"ఇంట్లో సామానేమయినా పోయి నట్లుందా?"

"సామానేం పోయినట్లు లేదండి. డబ్బు విషయంమాత్రం మా తమ్ముడు వస్తేగాని తెలియదండి."

"తమ్ముడంటే?"

"కమలాకరమండి."

"ఓహో మీ మిల్లులో మేనేజరుగా వుంటోన్నాయనా?" అన్నాడు అంతవరకూ నిశ్శబ్దంగా వింటూ కూర్చున్న రాజు.

"అవునండి"

"అతనికి మీఅమ్మాయిని ఇద్దామను కున్నా రనుకుంటాను?"

"నే ననుకున్నానండి. కాని మా వారి కిష్టంలేదు." నీ పని కానీయ మన్నట్లుగా చూశాడు రాజు రవణకేసి. రమణ రెండు క్షణాలు ఆలోచించుకుని మళ్ళీ మొద లెట్టాడు.

"మీ కెవరిమీదా అనుమానం లేదా? బాగా జ్ఞాపకం చేసుకోండి. ఈ మధ్యెప్పు డన్నా మీ వారెవరితోనైనా ఘర్షణ పడ్డా రేమో!"

ఏదో జ్ఞాపకానికి వచ్చినట్లు ఆమెకళ్లు మిలమిల మెరిశాయి.

"చెప్పండి సందేహించక"

"ఘర్షణేమీ లేదు కానండి, నిన్న నాల్గు గంటలకి మా వాడు..."

"మావాడంటే?"

మధ్యలో ప్రశ్నించాడు రవణ.

"ఆనందండి. ఐదు వేలు కావాలని అడిగా డండి. ఆయనకిచాలకోపంవచ్చింది. 'డబ్బంతా సుఖప్పం దేలకూ, చీట్లాటలకూ, స్నేహితులకూ తగుల బెడుతున్నావు. నీకా స్త్రిలో దమ్మిడీ కూడా దక్కకుండాచేస్తాను' అంటూ గట్టిగా కేకలేస్తూ, గబగబా మేడదిగి వచ్చా రండి. క్రిందికి వచ్చేటప్పటికి ప్రభాకరం కన్పించాడండి. ఆయన మరీ రెచ్చిపోయి, 'నీమూలానే నాకొడుకు చెడిపోతున్నాడు. ఈ సారింటికివస్తే పిస్తోలుతో కాలుస్తాను' అని వళ్ళు మరిచిపోయి మాట్లాడారండి. అత నెఱ్ఱబడ్డ ముఖంతో వెళ్ళిపోయాడు."

"ప్రభాకరం గురించి మీకేం తెలుసు?"

కాల్గేట్ క్లోరోఫిల్ చిగుళ్లను గట్టిపరుస్తుందని

వైద్యపరీక్షలో రుజువైంది!

చిగుళ్లను బలపరుస్తుంది!

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో రోజూ పళ్లను క్రమంతప్పకుండా తోముకుంటే చిగుళ్లు గట్టపడడానికి అవసరమైన జీవకణాలు పెరుగగలవు.

దుర్గంధాన్ని వెంటనే, గట్టిగా నిర్మూలిస్తుంది!

ఇతర మామూలు టూత్ పేస్ట్‌లకంటె కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్ దుర్గంధాన్ని గట్టిగా నిర్మూలించగలదని ఇటీవల జరిగిన పరీక్షలో రుజువైంది.

దంతక్షయాన్ని నివారిస్తుంది!

భుజించగానే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో పళ్లు తోముకుంటే పళ్లమెరుగును హరించే ఆమ్లాలను తగ్గించి, తద్వారా దంతక్షయాన్ని నివారించగలదు!

ఇంతకు మించి సచేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్‌లేదు!



• నీటిలో కరిగే క్లోరోఫిలిన్స్ గలవు.

ఇప్పుడు! ఆదాయకరమైన పెద్దసైజులో దొరుకుతుంది

CTPA/Q/5R



తూర్పార

ఫొటో: లంకా సూర్యనారాయణ—గొట్టిపాడు.

★ గురితప్పిన ఉరి ★

"నాకేం తెలియదండి. మావాడికోసం తరచు వస్తూ వుంటాడు."

"అతని ప్రవర్తనేమన్నా?"

"ఆ విషయమేమీ తెలియదండి నాకు."

"ఇంతకు ముందెప్పుడన్నా ప్రభాకరాన్ని కేకలేశారా మీ వారు?"

"ఆనంద్‌ని కేకలేసేవారు కానండి, ఎదుటపడి ప్రభాకరాన్నెప్పుడూ కేకలెయ్యలేదండి."

"మీ తమ్ముడిని ఒకసారి పంపండి."

"అతను లేడని చెప్పాకదండి. నిన్న సాయంత్రం మెయిలుకు విశాఖపట్టణం వెళ్ళాడు."

"అయితే రాగానే, మాకు కబురు పంపండి. వెంటనే రమ్మనమని అతనికి టెలిగ్రాం కొట్టండి."

"అల్లాగేనండి."

* * *

చిరునవ్వుతో ప్రవేశించాడానంద్. కుర్చీ ఒకటి దగ్గరకు లాక్కుని కూర్చున్నాడు.

"మీరు నారాయణగారి కుమారులా?"

అవునండి."

"పేరు?"

"ఆనంద్."

"ఏంపని చేస్తున్నారు?"

"ఏం లేదండి. బి. ఏ. పోయింది. అప్పటి నుంచి ఇంట్లోనే వుంటున్నా."

"ఉహూ. మరయితే మీకు...పాకెట్ మనీ......?"

"నాకు కావలసినపుడల్లా, మా నాన్నగారే యిస్తారండి. లేకపోతే మా అమ్మగారి నడిగి తీసుకుంటాను."

"మీ నాన్నగారు అడిగినప్పుడల్లా ఇస్తారా?"

"ఇన్నాళ్ళూ ఇచ్చేవారండి. ఈమధ్య కసురుకొంటున్నారు."

"నిన్నా, మొన్నా, ఏమన్నా కావాలని అడిగారా?"

"అవునండి. నిన్న అయిదువేలు కావాలని అడిగాను."

"ఇచ్చారా?"

"లేదు."

"ఏం?"

"నా స్నేహితుడు, నేను కలసి డబ్బంతా తగలేస్తున్నామని ఆయన అనుమానం."

"స్నేహితుడంటే?"

"ప్రభాకరం."

"ఏవిధంగా?"

"బి. ఏ. లో క్లాసుమేట్సుం."

"ఆ సమయానికి అతనెక్కడున్నాడు?"

"క్రింద వరాండాలో కూర్చుని."

"అంటే మీ నాన్నగారతన్ని చూచి ఉండవచ్చన్న మాట."

"నే డబ్బడిగితే, కోపం వచ్చి వాకింగ్ స్టిక్ తీసుకు క్రిందకు దిగివచ్చారండి. అప్పుడు చూచి...కోపంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడారండి. 'ఈసారి ఇంటికివస్తే పిస్తోలు పుచ్చుకు కాలుస్తా' నన్నారండి."

"ఉహూ. మరి ఆయనేం జేశారు?"

"ఏం చేయలేదండి. లేచి వెళ్ళిపోయారు."

"మరి మీరు?"

"నాన్నగారలా వెళ్ళగానే, నేకూడా బయటకు వెళ్ళి అతన్ని కలుసుకున్నానండి."

"నిన్న సాయంత్రం మీరెక్కడున్నారు?"

"ఆరు గంటలదాకా, బీచిలో ఉన్నామండి. తరవాత నేనింటికి వచ్చి, కాఫీత్రాగి కారు తీసుకు తొందరగా సినిమాకి బయలు దేరాను."

"ఒక్కరే వెళ్ళారా?"

"లేదండి. పార్కు దగ్గర ప్రభాకర్ వెయిట్ చేస్తున్నాడు."

"ఏం సినిమా?"

"వంశోద్ధారకుడు."

"పరశురామాలోనా?"

"అవునండి."

"మధ్యలో మీరుగాని, మీ మిత్రుడుగాని బయటి కెప్పుడన్నా వెళ్ళారా?"

"లేదండి."

"మీ నాన్నగారు విల్లేమైనా వ్రాసినట్లు తెలుసా?"

'రాసేరో లేదో తెలియదుగాని, రాస్తే ఏం వ్రాస్తారో మాత్రం తెలుసు."

"ఏం వ్రాస్తారు?"

"నాకేం ఆస్తి వుండదు"

"ఏం?"

"నేను డబ్బు దుర్వ్యయం చేస్తున్నానని మా నాన్నగారి అనుమానం. నా కొక్క గుడ్డి గవ్వ కూడా దక్కనివ్వనని బాహాటంగానే చెప్పేవారు. ఆయన చెప్పేది ఒకటి చేసేదీ ఒకటీ కాదు. చెప్పినంతా, బ్రహ్మం

ఉం తల్లక్రిందులైనా, చేసి తీరతారు."

"మరి మీ విషయం?"

"నా కేచింత లేదండి. డబ్బుంటే జల్సా చేస్తా, లేకపోతే నిశ్చింతంగా వూరట్టుకు తిరుగుతా. అది కాకుండా, మా వాళ్ళు అలక్ష్యం చేస్తారనే అనుమాన మేమాత్రం లేదు నాకు."

"మీ మేనమామను గురించి ఏమన్నా చెప్తారా?"

"మా మిల్లు మేనేజరు. మా చెల్లి కతనంటే ఇష్టం. వ్యవహారంమీద విశాఖపట్టణం వెళ్ళాడు. వస్తాడు," అన్నాడు విసుగ్గా.

రాజు తనలో తను నవ్వుకున్నాడు.

* * *

"నిన్న కాపలా కాసినది నువ్వేనా?"

అవునన్నట్లుగా గూర్ఖా బుఱ్ఱ ఆడించాడు.

"రాత్రంతా జాగ్రత్తగా కాపలా కాశావా?"

గూర్ఖా మళ్ళీ బుఱ్ఱాడించాడు.

"నువ్వు లేనప్పుడు, గేటు దగ్గర లెవ రుంటారు?"

"చాలసేపు నేనే వుంటానండి. నే భోజనానికి వెళ్ళినప్పుడు మాత్రం మా కుర్రాడుంటాడు. నే కూడా మా గుమ్మం లోంచి ఓ కంటితో చూస్తూనే వుంటా."

"మీ ఇల్లెంత దూరం?"

"కేకేస్తే వినిపిస్తాదండి."

"నిన్న సాయంత్రం ఎవరెవరు లోపలికి వెళ్లారో, బయటికివచ్చారో జ్ఞాపకముందా?"

గూర్ఖా బుఱ్ఱాడించాడు.

"అయితే చెప్పు."

"అయ్యగారు తిరిగివచ్చిన కొద్దిసేపటికి, చిన్నయ్యగారు వచ్చి మళ్ళీ లోందరగా కారు మీద వెళ్ళిపోయారండి తరవాత ఒక గంటకు కమలాకర్ గారు వెళ్ళారు......"

"నడిచేనా?"

"అవునండి. తరవాత 8½ గంటలకు చిన బాబుగారు కార్లో వచ్చారు..."

"చిన బాబుగారా? నువ్వు గుర్తుపట్టావా?"

"మా కారులో బయటికి వెళ్ళిన చిన బాబుగారుకాక, కారులో ఎవరు వస్తారు?"

"నువ్వు గుర్తు పట్టావా?" రెట్టించాడు రమణ.

గూర్ఖా కొద్దిసేపూరుకుని "బాగా చలిగా వుందని ముఖంనిండా మఫ్లర్ చుట్టుకున్నారు. కార్లో వెలుతురు కూడా సరిగ్గా లేదు. అయినా ఆయన చినబాబుగా రనడానికి మాత్రం సందేహం లేదు."

"కారులో ఇంకెవరైనా వున్నారా?"

"లేరండి. ఆయన ఒక్కరే."

"ఊ."

"మళ్లీ అరగంటలో తిరిగి వెళ్లిపోయి, తరవాత సినిమా వదిలిన కాసేపటికి మళ్ళీ వచ్చారండి."

"ఎనిమిదిన్నరకు చినబాబు వచ్చి, మళ్ళీ అరగంటలో వెళ్ళాడన్నది ఖాయమేనా?"

గూర్ఖా బుఱ్ఱాడించాడు.

"సరిగ్గా ఎనిమిదిన్నర గంటలకు?"

"అవునండి."

"నీ దగ్గర గడియారం వుందా?"

"లేదు."

"అయితే, అంత కచ్చితంగా ఎల్లా తెలుసు?"

"బాబుగారి కారును లోనికి విడిచి నే గేటు మూసేస్తూంటే, ఒకాయన సైకిలు మీద వెడుతూ ఆగి, అగి అడిగాడండి. టయి మెంతయిందని అడిగితే గడియారం చూసి చెప్పాడు."

"చిన్నయ్య తప్పితే ఇంకెవరూ రాలే దంటావ్?"

"రాలేదండి."

"గోడదూకి ఎవరన్నా రావడానికి వీలుందా?"

"తొమ్మి దడుగుల ఎత్తు గోడ దూకడం కష్టమండి."

"సరే నువ్వెళ్ళివచ్చు." గూర్ఖా శాల్యూట్ చేసి వెళ్లిపోయాడు.

తరువాత వంటవాణ్ని పిలిచి ప్రశ్నించారు. ఎంత తరచి తరచి ప్రశ్నించినా నాకేం తెలుసుబాబూ, ప్రొద్దునే వస్తాను, పోతాను. మళ్లీ సాయంత్రం వస్తాను, పోతాను. ఈ కాలమంతా నాకు వంటకూ వడ్డనకే సరిపోతుంది అన్నాడు. అంతకంటే భోగట్టా లాగలేక విసుగెత్తి అతణ్ని పొమ్మన్నాడు.

"అందర్నీ ఎగ్జామిన్ చేశాం బ్రదర్" అన్నాడు రమణ రాజుకేసి చూసి.

"ఒక్క కమలాకరం తప్ప."

"అతను లేడుగా, రాగానే, మళ్లీవద్దాం."

* * *

నీటిలో కలిపిన విషం త్రాగడంవల్లా, దానికితోడు స్లీపింగ్ పిల్సు వేసుకోవడం వలన రాత్రి 10 గంటలు ఒంటిగంటమధ్య నారాయణగారు మరణించివుంటారని శవ పరీక్షలో తేలింది. విషం శక్తివంతమయినది. నాలైదు గంటలలో ప్రాణంతీస్తుంది. సాయంత్రం రాజు, రమణ సావకాశంగా కూర్చుని సిగరెట్లంటించారు.

"నీళ్ళు సుబ్బన్న గదిలో ఎనిమిదింటకి పెట్టాడు కనుక, ఆయన తొమ్మిదింటికి పడుకుంటారుకనుక విషప్రయోగ మీవ్యవధిలోనే జరిగివుండాలంటావు?"

"వంటవాడు వంటగదిలో కెవరూ రాలేదన్నాడు. సుబ్బన్న నీళ్లు నూటిగా తీసుకెళ్ళి నారాయణగారి గదిలో పెట్టానన్నాడు దానికితోడు శవపరీక్షలో తేలింది కూడా తీసుకు ఆలోచించిచూడు."

ఇద్దరూ నిశ్శబ్దంగా ధూమ పానం కల్పించసాగారు.

"రాజూ! నువ్వు గమనించావో లేదో ఆ ఇంట్లో నారాయణగారంటే ఎవరికీఅంత సానుభూతి వున్నట్టుగా లేదే?"

రాజు చిరునవ్వు నవ్వాడు. "ఆ ఇంట్లో ఎవరికీకూడా ఆయనంటే పడదు. అడిగినప్పుడల్లా డబ్బివ్వడని కోపం కొడుక్కి. ఇందిరను, తమ్ముడి కివ్వడానికి ఒప్పుకోడని కోపం కమలమ్మగారికి. మేనమామను అలక్ష్యం చేస్తున్నాడని కోపం ఇందిరకు. ఇంక ఆయన "కేరక్టరు"లో సహజదోషాలుండనే వున్నాయి. చీటికీమాటికీ చిఱ్ఱుబుఱ్ఱులాడడం అతి పంక్చువల్ గా ఉండడం, కోపంవస్తే వళ్లుమరచి, మంచీ మర్యాదా లేకుండా మాట్లాడడం, నిజానికి ఆ ఇంట్లో అంతా ఆయనంటే భక్తిలేని భయంతో ఎప్పు డీపీడ విరగడవుతుందా అన్నట్లు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకునున్నారు. ఆయనంటే సానుభూతి ఏమన్నా వుంటే సుబ్బన్నకే."

"బలేగావుందే ఇది. కొడుకు, కూతురు, భార్య, నమ్మకస్థుడయిన బంటు. అంతా కావలసినవాళ్ళే. అందరికీ ఆయనంటే మళ్ళీ సానుభూతి తక్కువే. ఇంతకీ హత్యెవరు చేసుంటారు చెప్మా!"

"ఇంకా ప్రభాకరం, వంటవాడు వున్నారుగా?"

"ప్రభాకరం వట్టి కుందేలు. వంటవాడికి హత్యచేయవలసిన అగత్యమేమీ లేదు. నా కొక్క చిన్నసందేహం ఇంతవరకూ వున్న ఆధారములనుబట్టి ఆనంద్ ను ఎందుకు అరెస్టు చేయకూడదు?"

"తొందరపడి అరెస్టుచేస్తే, డిఫెన్సుకు మనకేసు నిల్వదేమోనని అనుమానం ఇంకా ఋజువులకోసం ప్రయత్నించాలి. ఆనంద్ ప్రభాకరుల గత చరిత్రకు గట్టిప్రయత్నం చేయించు."

403 వచ్చి శాల్యూట్ చేశాడు, రమణ అతనికేసి తిరిగాడు.

(61-వ పేజీ చూడండి)

★ గురితప్పిన ఉరి ★

(11-వ పేజీ తరువాయి)

"సమాచార మేమైనా ?"

"నారాయణగారు మిల్లు, పదివేలరొక్కం తప్ప మిగిలినదంతా భార్యా కూతుళ్ళకి సమానంగా రాశారండి. మిల్లు కూ ఆ పదివేల రొక్కానికీ వకీలుగార్ని ట్రస్టీగా నియమించి ఐదేళ్లలోపుగా ఆనంద్ ప్రయోజకుడైతే అతని కిమ్మని, లేకపోతే అనాథ శిశువులకు ఆశ్రమం కట్టించమనీ వ్రాశారండి. కమలాకర్ గారు నాల్గేళ్ళనుంచి మిల్లులో మేనేజరుగా వుంటున్నారుటండి. మంచి వ్యవహారదక్షుడు. మితభాషి. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూంటారుట. ఆయన హృదయంలోతు తెలుసుకోవటం చాల కష్టంటండి. నిన్న ఆయన మెయిలుకు బయలు దేరడానికి ఒక నలభై నిముషాలముందు విశాఖపట్టణం వెడుతున్నానని సెంట్రల్లో కన్పించిన కొందరు మిత్రులకి చెప్పారటండి. మెయిల్లో I-D డబ్బాలో ఒక బెర్తు రిజర్వు చేయించుకున్నారుటండి. ఆ డబ్బాలోంచి ఎవరు దిగుతారో చూడమని వాల్తేరులో మన రైల్వేసిబ్బందికి ఫోన్లో చెప్పావండి."

"సమాచార మేమైనా వచ్చిందా ?"

"వచ్చిందండి. అందులోంచి దిగినాయన మీద పోలీసు నిఘా వేశారుటండి. ఆయన వెయిటింగురూములోకెళ్ళి స్నానంచేసి పది హేనునిముషాల్లో తనపర్సుకన్పించటంలేదని రిపోర్టిచ్చారుటండి. ఆయన పేరుకూడా కమలాకర్ టండీ. మొత్తం మీద పోలికలన్నీ మన కమలాకర్ గారికి సరిపోతున్నాయండి. ఆ పెట్లో ఇంకో ఆయనెవరో వున్నారుటండి. టి. సి. ని పంపి టికెట్ చెక్ చేయించారటండి. ఒంగోలునుండి కలకత్తా వెడుతున్నాడటండి."

"అబ్బా చాల సేకరించావే. ఆనంద్ గురించేమైనా ?"

ఇనస్పెక్టరుగారి పొగడ్తలో 408 ముఖం విప్పారింది. ఉత్సాహంగా చెప్పసాగాడు.

"ఆనంద్ మొదటి ఆట మొదలు పెట్టిన గంటలోపుగా బయటికి కారులో ఎక్కడికో వెళ్ళినట్లు సినీమా గేటువాడి సాక్ష్యం వుందండి."

"మళ్ళీ ఎప్పుడు వచ్చాడో చూశాడా?"

"లేదుటండి."

"ఊఁ."

"ఈయన చందూలాల్ దగ్గర మూడు వేలు అప్పుజేశాడటండి. ఆ సొమ్ము ఈ పూట చెల్లించకపోతే "మీ నాన్నగారికి చెపుతాను, దావా వేస్తాను" అని బెదరించాడుటండి."

"కట్టాడా ?"

"లేదండి."

"సరే, నువ్వెళ్ళు."

"మొత్తానికి గట్టివాడివే", అన్నాడు రాజు 403 వెళ్ళగానే.

ఏమిటనుకున్నావు మా డిపార్టుమెంటంటే అన్నట్టుగా చూశాడు రమణ. ఇంతలో గడియారం గంటలు కొట్టసాగింది. 'అరె ఎనిమిదయిపోయిందే' అని ఉలిక్కిపడిలేచి రమణ రాజుకి గుడ్ నైట్ చెప్పి వెళ్ళిపోయాడు.

*   *   *   *

మర్నాడురాజుకి ఫోన్‌చేసి 'కమలాకర్ వచ్చాట్ట. నాకు కొద్దిపనివుంది. నువ్వెళ్ళి కలుసుకో," అని చెప్పాడు రమణ.

ఈయనకు 'కబురెప్పుడు వెళ్ళిందీ, ఎల్లా వచ్చాడప్పుడే' అనుకుంటూ భోజనం కానిచ్చి కారు స్టార్టు చేశాడు రాజు.

బాట కిరువైపులా అందంగా వరుసగా పాతిన రకరకాల పూలమొక్కల సౌందర్యాన్ని, మలయమందమారుతాలకు విలాసంగా, ప్రథమ గర్భిణి చిరునవ్వులా తీవిగా తలలూపే లేగొమ్మల చివర్ల అందాన్ని తనివి తీర ఆస్వాదిస్తూ, కారును మెల్లగా పోనిస్తున్నాడు రాజు. బాటకు కొద్ది దూరంలో తెరచుకునివున్న కారుషెడ్డు కన్పించింది. రెండు కార్లున్నాయి; అందులో ఒకటి నారాయణగారి కుటుంబ ముపయోగించేది; రెండోది కేసుల్లో వుపయోగించే టూసీటర్. కొత్త మోడల్ కారు మరొకటి వీధి వాకిలిలో వుంది.

రాజు హాల్లో ప్రవేశించగానే సుబ్బన్న కన్పించి, బాబు స్నానం చేస్తున్నారు, ఒక్క నిమిషం కూర్చోండని లోనికి వెళ్లాడు. రెండునిముషాల్లో కమలాకర్ వచ్చి రాజును విష్‌చేసి కుర్చీలో కూచున్నాడు. 'అందగాళ్లలో లెక్క. అందుకనే ఇందిర అంత మోజు పడుతోంది', అనుకున్నాడు రాజు మనసులో.

"సారీ! మీకు ప్రయాణ బడలికన్నా తీరకుండా వచ్చాను."

"......................"

"..........అనుకోకుండా అవాంతరం రావడం, దానికితోడు మీరు వూళ్ళో లేకపోవడం......" నాన్చాడు, రాజు ఈ మూగితో ఏవిధంగా మాట్లాడాలో సరిగ్గా తెలియక.

కమలాకర్ బద్ధకంగా ఆవలించి వళ్ళు విరుచుకున్నాడు.

"సార్! మీకు బద్ధకంగా వున్నట్లుంది. ఇంకోసారి వస్తాలెండి." రాజు కుర్చీలోంచి లేచాడు.

"ఫరవాలేదులెండి. మీ రడగదలసినదేదో అడగండి."

"మీరు ఆఖరిసారి చూచినపుడు మీ బావగారెలా వున్నారు?"

"చాలా కులాసాగా వున్నారండి. నే తెచ్చి ఇచ్చిన డబ్బుకూడా తీసుకున్నారు."

"ఎంత?"

"ఏడువేల ఎనిమిది వందలు."

"రసీ దేమైనా ఇచ్చారా?"

కమలాకర్ ముఖమెర్రబడింది. "నేనెంత లేనివాణ్నయినా, స్వంతబావగారి డబ్బు కాజేసేటంతటి నీతిదూరుణ్ణి కాను. నాల్గేళ్ళనుంచి లెక్కలు నేనే చూస్తున్నాను. నేల మీద వ్యాపారం నడుపుతున్నాను. ఇంతవరకు 'దమ్మిడీ తిన్నావు నువ్వని' ఎవ్వరు నన్ను వేలెత్తి చూపినవారు లేరు."

"కోపపడకండి. ఏదో డబ్బులో వనికదా అని..."

"ముందు మీపని కానియ్యండి. "కమలాకర్ కటువుగా అన్నాడు.

"మీరు వెళ్లేముందు మీ బావగార్ని చూశారా?"

"లేదు. నే విశాఖపట్టణంలో చేయవలసినదంతా ముందే ఆయన వివరంగా తెల్పారు. ఇంకోసారి కలుసుకోనవసరం లేదు. కలుసుకుంటే ఆయనకి కోపమొస్తుందికూడాను."

"మీరు వెళ్ళేరోజున మీ బావగారెవరి మీదన్నా కోపగించారా?"

"ఇంచుమించు ఆయనకి ఎవరిమీదో ఒకరి మీద రోజూ కోపం వస్తూనే వుంటుంది. అదే గాక, ఆ రో జారుగంటలదాకా నే మిల్లులోనే వున్నా."

"నాల్గింటికే ఇంటికి వచ్చారని మీ అక్కగారు చెప్పారే" ఆశ్చర్యాన్నభినయిస్తూ అన్నాడు రాజు.

"ఓహో! అలా చెప్పారా? నాకు సరిగా జ్ఞాపకం లేదులెండి," అన్నాడు కమలాకర్ చిరాకుగా.

"మీ రాత్రి వెన్నింటికి బయలుదేరారు?"

"ఏడున్నర గంటలకు"

"మెయిలు ఎనిమిదింటికిగా? అంత పెందరాళ్ళే బయలుదేరారే?"

"ఆదరాబాదరా వెళ్ళి అందకపోతే అవస్థ పడటం అలవాటు లేదు"

"స్టేషన్లో ఎఱిగున్న వాళ్ళెవరైనా కన్పించారా?"

"నన్నెరిగిన రైల్వే వుద్యోగులు చాలమంది వున్నారు. ఒకరిద్దరు కన్పించి పలకరించారు కూడా."

"ఆ రోజు మెయి లరగంట ఆలస్యంగా బయలుదేరింది తెలుసా?"

★ గురితప్పిన ఉరి ★

"అక్కర్లేదే, టయిముకే బయల్దేరిందే," కమలాకర్ ఇరుకులో వున్నట్లు కుర్చీలో కదిలాడు.

"మీ రెక్కిన ఫ్లైటులో ఇంకెవరన్నా వున్నారా?"

"ఎవరూ లేరండి. ఒంగోలులో కొబ్బరోలు కలకత్తా వెళ్ళే ఒకాయన ఎక్కాడు."

"పరిచయమేమైనా ఏర్పడిందా?"

"రైల్వే ఫ్రెండ్ షిప్ వగైరా."

"ఆయన ఎడ్రసు?"

కమలాకర్ నోట్ బుక్ తెరిచాడు. "దీనబంధు. ఏజంట్, పీపుల్స్ నేషనల్ ఇన్సూరెన్స్. కలకత్తా."

"సరే అయితే నే వెళ్ళొస్తా; సెలవు." రాజు గుమ్మందాకా వెళ్ళి ఏదో మరచినట్లు వెనక్కి తిరిగాడు. కమలాకర్ చూపులు తూపుల్లా వెన్నంటుతున్నాయి.

"ఈతని కెంత అభిమాన మనిపించింది," అనుకున్నాడు రాజు.

"క్షమించాలి. మీ కెన్ని కార్లున్నాయి"

"రెండు. ఒకటి మా బావగారి కుటుంబానికి, రెండవది నాకు స్పెషల్."

"క్రిందటిసారి వచ్చినపుడు మీ కారు కన్పించలేదేం?"

"నా మిత్రుడొకడు తీసుకు వెళ్ళాడు."

"ఎడ్రసు?"

"దీనబంధు 287/11 పెరంబూర్."

"ఆల్ రైట్ థాంక్స్"

కారు శరవేగంగా దూసుకుపోతోంది. మైదానం, పార్కు, పరసురామా టాకీస్, పోస్టాఫీసు, పెరంబూరు స్టేషన్, ఒక్కొక్కటే వేగంగా ఎవరో తోస్తున్నట్లు వెనక్కి పరుగెత్తుతున్నాయి

'అరె ఇంతకీ అడగదలచిన ప్రశ్న అడగనే లేదే' అని రాజు నాలిక కరుచుకున్నాడు.

* * *

పదిరోజులు గడచిపోయాయి.

"ఏం బ్రదర్ కేసు అతీ గతీ లేదు. ప్రోగ్రెస్ రిపోర్టు పంపమని రిమైండరు తయారయింది," అన్నాడు రమణ గదిలో ప్రవేశిస్తూ.

"చురుగ్గా పరిశోధన సాగిస్తున్నామని జవాబు రాయకపోయావా? మీ కలవాటేగా?" అన్నాడు రాజు నవ్వుతూ.

"నవ్వు! నవ్వు! ఎలుకకి ప్రాణసంకటం, పిల్లికి చెరలాటం."

"సరేకాని కొత్త విషయాలు?"

"కావలసినన్ని. కలకత్తాకు, వాల్తేరుకు కమలాకర్ ఫోటోలు పంపి కన్ఫర్మేషన్స్ తెప్పించాను. దీనబంధు ఆదినం కారు సాయంత్రం నాల్గుగంటలకు తీసుకున్నాడని, రాత్రంతా తన దగ్గరే వుందని చెప్పాడు. ప్రక్క ఇంటివారుకూడా ప్రొద్దున్న దీనబంధుతో మాట్లాడడానికి వెళ్ళినపుడు ఆ కారక్కడ చూశామని చెప్పారు. ఆ కారు దేనికుపయోగించారు మీరని అడిగితే మాత్రం అది నీకు చెప్పవలసిన అవసరం లేదన్నాడు.

"కమలాకర్ ఇనప్పెట్టెలో ఎనిమిదివేలు పోయాయని రిపోర్టిచ్చాడు..... ..."

"పెట్టెవరు తెరిచారు?"

"కమలమ్మగారు, కమలాకర్."

"తాళా లెవరి దగ్గరుంటాయి?"

"ఒకటి నారాయణగారిదగ్గర, రెండవది కమలమ్మగారి దగ్గరట."

"నారాయణగారిదగ్గర తాళా లున్నాయా?"

"అవి హత్యజరిగిన రోజునుంచీ కనుపించటం లేదుట."

". మూడవ విశేషం ఆనంద్ చందూలాల్ బాకీ పూర్తిగా తీర్చివేశాడు. రెండు మూడు వేలు గుఱ్ఱప్పందేలకుకూడా పెట్టాడని వినికిడి. పెద్ద వడ్డీవ్యాపారస్తుల నందరినీ కలసి చూశాను. వాళ్ళెవరూ ఆనంద్ అనే అతణ్ణే ఎరగమన్నారు.

ఆనంద్ ని డబ్బెక్కడిదని అడిగితే పర్సు దొరికిందన్నాడు. రెట్టించి అడిగితే నీకెందుకు పొమ్మన్నాడు.

"పర్సేమయినా పోయిందని రిపోర్టు వచ్చిందా?"

"లేదు. మూడవది, ప్రభాకరం ప్రథండు జల్సారాయుడే కాని అంత అపాయకరమైనవాడు కాడు. ఇంతకుముందు ఒక పేకాట కేసులోను, రెండు త్రాగుడు కేసుల్లోనూ ఇరుక్కున్నాడు. మొదటిసారి వార్నింగు ఇచ్చారు. తరువాత రెండుసార్లు చెరి రెండువందలు వడ్డించారు."

ఇంతలో ప్యూన్ వచ్చి కవరు ఇచ్చాడు. ఇదేమిటి ఆహ్వానములాగుందే అనుకుంటూ రాజు తెరిచాడు.

"ఇదిగో రమణా! ఆహ్వానం. ఈపూట మనకి కమలాకర్ గొప్పగా విందుచేస్తాడు."

"ఎందుకు?"

"ఎందుకా?" రాజు టేబిలు మీద పేపరుషీట్స్ గబగబ తిరగేశాడు.

"విజయా క్రాస్ వర్డ్స్ లో కమలాకర్ కు లక్షరూపాయలు వచ్చాయి."

"ఆ మొద్దుబుఱ్ఱలో ఇంత తెలివి వుందనుకోలేదుభాయ్. ఇంతకీ కేసుగొడవేంచేశావు? ఆనంద్ ని అరెస్టుచేద్దామా?"

"తొందరపడతావేం? ముందు పార్టీ అవనియ్యి. లేకపోతే మనకి విందూ లేదు; ఇంకోసారి వాళ్ళింట్లో ఆహ్వానమూ వుండదు," అన్నాడు రాజు నవ్వుతూ.

"తమ ఆదేశం శిరసావహిస్తాను."

"మంచిది."

రాజు వెళ్ళేటప్పటికింకా అతిథులెవ్వరూ రాలేదు. హాలులో కుర్చీలు సర్దుతున్నారు. "హల్లో! కంగ్రాచులేషన్స్" అంటూ ట్వీడ్ సూటులో వెనక్కి తిరిగి వున్న వ్యక్తిచేయిపట్టి బలంగా గుంజాడు రాజు.

"ఓ! సారీ. కమలాకర్ అనుకున్నా."

ఆనంద్ హృదయమంతా విప్పి చిరునవ్వు నవ్వాడు. "పరవాలేదులెండి. నాకు ఇవ్వకూడదా షేక్ హేండ్?"

రాజు సిగ్గుపడిపోయాడు.

పార్టీ చాలా గ్రాండుగా ముగిసింది. లాటరీలో నెగ్గినది కమలాకరైనా చూసేవాళ్ళంతా ఆనంద్ ఆనందోత్సాహాలుచూసి నెగ్గినది అతనుకాదుకదా! అనుకున్నాడు. "కమలాకర్ నెగ్గితేయేం, నే నెగ్గితేయేం?" అనేటట్లుగా వుంది అతని చిరునవ్వు.

వంటరిగా దొరికిన సమయంచూసి, తన సందేహం బయట పెట్టాడు రాజు.

"అప్పుడంత తొందరగా ఎల్లా రాగలిగారు కమలాకర్ గారు?"

"నే సుమారయిదింటికి విశాఖపట్టణంలో మా బసకి వెళ్ళాను. ఆనందిచ్చిన టెలిగ్రాము అప్పటికే వచ్చివుంది. పనంతా తొందరగా పూర్తి చేసుకుని మా గెస్టు కారు తీసుకుని తొందరగా వచ్చేశాను."

"అతను కారు స్పీడ్ డ్రయివింగ్ లో ఆల్ ఇండియా చాంపియన్ తెలుసా?"

ఇద్దరూ వెనక్కి తిరిగారు. ఇందిర విశాల నయనాలు గర్వంగా చూస్తున్నాయి.

"ఓహో!"

అందరికీ గుడ్ నైట్ చెప్పి బయలుదేరాడు రాజు. అతనికి రాత్రంతా నిద్ర పట్టలా. కేసు రికార్డంతా మూడు నాలుగు సార్లు తిరగేశాడు. రైల్వేగైడు పరిశీలించాడు. బుర్రాడించాడు. పెదవులు విరిచాడు. తుదకేమీ తోచక ఎల్లా వున్నదల్లా వదలి మళ్ళీ మంచమెక్కాడు. కలత నిద్ర. ఆ నిద్రలో.

పెద్ద ఉరిస్తంభం. దానిక్రింద చిరునవ్వు చిందులాడే ఆనందు ముఖం తెల్లగా, పాలిపోయి, ఘోరం.— ఉరిత్రాడు గురితప్పి వచ్చినదానిలా ఆనంద్ పీక చుట్టుకొంటున్నట్టుంది. రాజు భయంతో కళ్ళు మూసుకున్నాడు నిద్రలోనే.

"ఓ సారీ మీరా! కమలాకర్ అనుకున్నా!"

"ఏం నేనయితే షేకుహాండు ఇవ్వకూడదా?" అతని చిరునవ్వు రాజుని సూటిపోటులా బాధపెడుతోంది. ఏమిటా చిరు

నవ్వు. దానిముందు తానెందుకు ఓడించుకు పోతున్నాడు?

రాజు ఉలిక్కిపడి లేచాడు. సూర్యకిరణాలు కిటికీలోంచి తొంగిచూస్తున్నాయి. కాఫీ త్రాగి ఏం తోచక జూలియస్ సీజరు తీశాడు. పదిహేను నిముషాల్లో మూసేసి మళ్ళీ ఆలోచించ సాగినాడు.

—చిరునవ్వు. ఏమిటా చిరునవ్వులో అంతర్లీనమైన అర్థం?—అతని ముఖం చాటంతయింది. లేచి ఫోన్ తీశాడు.

"హల్లో!" అవతల గొంతు పిలుస్తోంది.

"..............."

"ఆ ఏమిటీ?"

"..............."

"సరే అలాగే చేస్తా. కానీ ఇదంతా గారడీగా వుంది. నువ్వు నాల్గింటిదాకా రావద్దన్నా వచ్చి నీకు నిద్రాభంగం కలుగ చేస్తానేమో!"

రాజు టెలిఫోన్ క్రింద పెట్టాడు.

* * *

బూట్ల టకటకతో అతనికి మెలకువ వచ్చింది. "అప్పుడే వచ్చావు నువ్వు? సరే కూర్చో. ఇప్పుడే వస్తా." ముఖం కడుక్కుని చిన్న టవలుతో తుడుచుకుంటూ వచ్చి "అరె నాల్గు దాటిందే!" అన్నాడు రాజు ఆశ్చర్యంగా.

రమణ కుర్చీలోంచి లేచి రెండడుగులు ముందుకు వేశాడు.

"ఒక్క క్షణమాగు. ఇడ్లీ, ఉప్మా, పెసరట్........"

"చాలింక. ఇదేమన్నా కాఫీహోటలా"?

"ఈరోజు స్పెషల్."

"అమ్మబాబో, అన్నీ తింటే నువ్వు చెప్పేది వినడానికి చోటుండదు."

ఫోను గణగణమోగింది. రాజు రిసీవ రందుకున్నాడు.

"ఎవరు ?"

"కమలమ్మగారు."

"ఏమంటారు ?"

"ఆకలుడిగాయి కనుక, నీ ఎరికనేమైనా మంచిసంబంధముంటే చూడమంటారు."

"బాబ్బాబూ నన్ను మరచిపోకయితే, కమనీయకాంతా కనకాలు. ఇంకా బ్రహ్మచారిగాణ్ణి."

"తనకుమాలిన ధర్మమా ?" ఇద్దరూ పగలబడి నవ్వారు. వంటవాడు, రాజు చదివిన లిస్టంతా టేబిలుమీద పరిచాడు.

"నాకు కాఫీచాలు."

"కంగారు పడతావే? దొరికిందే ఛాన్సని పట్టకపోతే కడుపులో చాలా కాళీ వుంటుంది."

రాజు నవ్వుతూ మొదలు పెట్టాడు. "నువ్వు షేక్స్పియరు చదివావూ?"

"లేదు. ఏం?"

"అయితే కంఠతాపట్టు. మంచిప్రయోజనముంటుంది."

"అసలుసంగతి చెప్పక ఈడొంక తిరుగుడంతా ఏమిటి."

"చెప్పబోయేదానికి నాంది. హృదయం విప్పి చిఱునవ్వు నవ్వలేని వానిహృదయంలో శాంతివుండదు. అగ్నిపర్వతాలురగులుతూంటాయి. ఎప్పుడూ తీవ్రంగా ఏదో కొంప మునిగిపోతూన్నట్లాలోచించే వాడి హృదయంలో సైతాను తిష్టవేసుకుని వుంటాడు, వాడు చాల అపాయకారి....."

"ఇది ప్రస్తావన అనుకుంటాను. పూర్తయిందా?"

"నా ధోరణి కడ్డురాకు. వాళ్లని చూసి మనం మోసపోతాం. జాలిదలుస్తాం. పెద్దవేదాం తనుకుంటాము. కమలాకర్ స్టేషనికి కావలసినంత ముందుగా వెళ్ళి అనూహ్యమైన ఎలిబీ కల్పించుకున్నాడు. దాన్నింకా బలీయం చేసుకోడానికి వాల్తేరు స్టేషనులో పోలీసు రిపోర్టిచ్చాడు. మెయిలుకు అర్థగంట ముందు బయలుదేరే లోకల్ ట్రెయినులో ఎక్కి పెరంబూర్లో దిగి టాకీసుకు వెళ్ళాడు.

"మరి రైల్లో వెళ్ళింది?"

"అతని మిత్రుడు."

"మనకొచ్చిన కన్ఫర్మేషన్స్?"

"అక్కడికే వస్తున్న. టాకీసులో పదిపదిహేను నిముషాలు కూర్చుని బయటికి వచ్చాడు. ముందే జాగ్రత్తపడి సంపాయించుకున్న యిగ్నిషన్ (Ignition) కీతో కారు స్టార్టుచేసాడు. నే మోసపోయినట్లుగానే సినిమాహాలు గేటువాడు, గూర్ఖాకూడా పప్పులో కాలేసారు. ఎవరూ చూడకుండా గబగబా యింట్లో ప్రవేశించి ఆఫీసుగది ద్వారంగుండా బావగారిగదిలో ప్రవేశించి విషంకలిపి మళ్ళీకారులో టాకీసుకు తిరిగి వెళ్లాడు. కారక్కడ వదిలేసి మిత్రునింటికి బయలుదేరి టూసీటర్ స్టార్టు చేశాడు. బిట్రగుంటలో మెయిలెక్కాడు. అతని మిత్రుడు కారెక్కాడు."

"ఇంత ఆలస్యమయినాకనా"

"ఎంతా? ఎల్లాలేదన్నా మెయిలు బయలుదేరడానికి పదిహేను నిముషాలన్నా పెరంబూర్లో ముందుదిగుతాడు. ఇకనంతా గంటలోపు పనేగా. ఆలిండియా మోటారు కారు స్పీడ్ ఛాంపియన్ నూటముప్పై మైళ్లు నాల్గున్నరగంటలు ప్రయాణం చేసే మెయిలును గంట ఆలస్యంగా బయలుదేరి అందుకోవడం ఆశ్చర్యంకాదు. ఒంగోలులోపుగా అంటే బహుశా బిట్రగుంటలో మెయిలెక్కి వుండాలి.

"నారాయణగారు ఆనంద్పై బాగా కోపగించి నట్లతనికి తెలుసు. అతనిపై సులభంగా హత్యానేరం తోసెయ్యొచ్చనుకున్నాడు. ఇంచుమించు త్రోసేసాడే కూడా. మనం ఆనందును అరెస్టుచేయ సంకోచిస్తున్నామని అక్కగారికి దొంగలేఖలు చూపి మభ్యపుచ్చి యినుపపెట్టెలో డబ్బు పోయింది, అది హంతకుడే కాజేసి ఉండాలని మనకు నమ్మిక కలిగించాడు. దానితో ఆనంద్ మీద అభియోగం స్థిరపడింది. కాని ఆనంద్ చిఱునవ్వు నన్ను చీకాకు పెట్టింది. హంతకుడంత నిష్కల్మషంగా ఆహ్లాదకరంగా నవ్వగలడా?"

"ఇంతకీ చిఱునవ్వు నీకు నిజం తెలిపిందంటావు?"

రాజు మృదుమధురంగా నవ్వాడు; "అంతేకాదు. తూపుల్లాంటి చూపుల అంతరార్థమేమిటా అని ఆలోచించాను. "మెయిలర్థగంట లేటుగా బయలుదేరిందికదూ?" అంటే అతను పడ్డ తికమక గమనించాను. ఆరింటిదాకా మిల్లులోనే వున్నానన్న అబద్ధాన్ని అతని నోటనే సవరింప జేశాను. కానీ యిన్నాళ్లూ నన్ను వేధించిన సమస్య— కంచుకోటలాంటి ఎలిబీ — అది భేదించటమెల్లాగా అని. ఇందులో కొంత సైకాలజీ వుపయోగించింది. నా అనుమానాలు నిరాధారాలు కావని నిరూపించింది. ఇంక ఋజువులకోసం ప్రయత్నించు".

"అప్పుడే ఏమయింది! అసలు కమలాకర్ హత్య జేయటంలో అతని ఉద్దేశం?"

"నువ్వు ఒకసారన్నదే కమనీయకాంతా కనకాలు. ఈ విషయంకూడా యిన్నాళ్లూ నా బుర్రలో కెలుకుతోనే వుంది."

"అది ఎల్లాగయినా అతనికే దక్కవిగా?"

"ఏం చెప్పగలం ? Frailty thy name is woman. రేవు నీ చాకచక్యం చూసి యిందిర నిన్నే వరించవచ్చు. అసలు నారాయణగార్కి యిందిర అతన్ని వివాహమాడడం యిష్టం లేదు. ముందే జాగ్రత్తపడితే మంచిదనుకున్నాడు."

"Well said Well said" అంటూ తప్పట్లుకొట్టేసు అప్పుడే గదిలో ప్రవేశించి చివరి రెండు ముక్కలూ విన్న ఆనంద్.

"వెంకయ్యా! కాఫీ పట్రా రమణయ్యగారి...రమణ రాజుని మింగేసేటట్లు చూశాడు. మీరన్నీ ఖాళీచేసి నాకు కాఫీ పోయిస్తారా?"

ముగ్గురూ పకపకా నవ్వారు. ★

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము క్షాళ, విస్ఫుత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును 20తు. డబ్బీ రు. 3-4-0 పోస్టేజి రు 1-1-0

సి. వి. ఎ అండ్ కో. (ఆయుర్వేద సమాజం)

పెరిదేపి (పోస్టు) — నెల్లూరు జిల్లా,